## నయా మాల్



# బకిల్ వడ్డాణం...

**బెల్టు అంటే** ఒకటే బకిల్ ఉండటం మనం చూస్తుంటాం. కానీ అందుకు భిన్నంగా బెల్టు చుట్టూ వాటిని డిజైన్ చేస్తే చూసేందుకు వెరైటీగా ఉంటుంది కదూ! అచ్చం అలాంటిదే 'పోలో రాల్ఫ్ లారెన్ మెటల్ యాక్సెంట్ స్వేడ్ బెల్ట్'. లెదర్‌తో చేసిన ఈ బెల్టు.. చూసేందుకు వడ్డాణంలా అందంగా కనిపిస్తుంది. దీని చుట్టూ సిల్వర్ రంగు మెటల్‌తో రూపొందించిన బకిల్స్‌లాంటి బిళ్లలు అమర్చి ఉంటాయి. దీంతో దీన్ని ఏ అవుట్ ఫిట్ మీద ధరించినా సాధారణ బెల్టు కన్నా భిన్నంగా, కొత్త లుక్‌ని ఇస్తుంది. జీన్సు మీదే కాదు, లూజ్‌ప్యాంట్లు, మిడి డ్రెస్‌లు, లాంగ్ ఫ్రాక్‌ల మీదా దీన్ని ఫ్యాషనబుల్‌గా ధరించవచ్చు. సుమారు రూ.63వేలు ఖరీదు చేసే ఈ బెల్టును ralphlauren.global వెబ్‌సైట్లో అమ్ముతున్నారు.

# నీ గళ్ల స్కర్టు చూసి...



# మాస్క్‌తో మస్త్ నిద్ర!



**నిద్రపట్టాలంటే** చీకటిగా ఉండాలి. ప్రశాంతమైన వాతావరణం కావాలి. అలాంటి ఏర్పాటు చేస్తుంది 'ఆరా స్మార్ట్ స్లీప్ మాస్క్'. నలుపు రంగులో కళ్ల మీద ఎలాంటి ఒత్తిడీ పడకుండా ఉండేలా తయారు చేసిన ఇది వెలుతురును ఆపుతుంది. ఇందులో ఉండే స్పీకర్లు మనసుకు సాంత్వన కలిగించే సంగీతాన్ని వినిపిస్తాయి. నిద్రలేమి సమస్యల్లాంటి వాటిని పోగొట్టి, మనసును ఉత్తేజ పరిచేందుకు సాయపడే లైట్ థెరపీ కూడా ఇందులో ఉంది. ఒత్తిగిల్లి పడుకున్నా ఇబ్బంది లేకుండా ఉండేలా దీన్ని డిజైన్ చేశారు. ఒకసారి చార్జింగ్ పెడితే వారం రోజులు వాడుకోవచ్చు. aura-circle.com లో దీన్ని అమ్ముతున్నారు. ధర రూ.16,800.



# షేక్... చేసేస్తుంది!





**ఉరుకులు పరుగుల** జీవితంలో ఒత్తిడి నుంచి తప్పించుకునేందుకు జనం ఆరోగ్యకరమైన ఆహారం దిశగా అడుగులు వేస్తున్నారు. అందుకోసం పండ్లతో చేసే జ్యూస్‌లు, షేక్‌లు, స్మూతీల్లాంటివి రోజువారీ జీవితంలో భాగం చేసుకుంటున్నారు. వీటన్నింటినీ సులభంగా చేసుకునేందుకు వండర్ షెఫ్ సంస్థ 'మాగ్నెటో బ్లెండర్'ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. దీంతో పాటు గ్లాసులా ఉండే చిన్న, పెద్ద జార్‌లు వస్తాయి. వీటికి మూత పెట్టి బ్లెండర్‌లో పెడితే అయస్కాంతం సాయంతో అది సరైన పొజిషన్‌లో ఫిక్స్ అవుతుంది. తర్వాత అక్కడ ఉండే బటన్ల సాయంతో మనకు కావలసినంత స్పీడ్‌తో జార్‌ను తిప్పుకోవచ్చు. పూర్తవగానే నేరుగా తాగొచ్చు. బ్యాగులో పెట్టుకుని మనతో పాటు తీసుకెళ్లొచ్చు. ఈ జార్‌లతో పాటు ఒక సిప్పర్ మూత కూడా ఇస్తారు. మన అవసరాన్ని బట్టి ఏదో ఒకటి వాడుకోవచ్చు. వేరే బ్లెండర్‌లతో పోలిస్తే శబ్దం తక్కువ వచ్చేలా, పిల్లలు కూడా సులభంగా వాడగలిగేలా దీన్ని రూపొందించారు. wonderchef.com లో దొరికే దీని ఖరీదు 6,999 రూపాయలు.

**ఫ్యాషన్** ప్రపంచంలో స్కర్టుది ప్రత్యేక స్థానం. గడుల డిజైన్‌దీ అంతే సుస్థిరం. అయినా సరే ట్రెండింగ్ ఫ్యాషన్‌లో మాత్రం ఇవి ఎప్పుడూ ముందే ఉంటాయి. కొంచెం వెరైటీ డ్రెస్ ట్రై చేయాలనుకున్నా అమ్మాయిల ఎంపిక ముందుగా స్కర్టుపైనే ఉంటుంది. అందులోనూ అందమైన రంగుల్లో గడుల డిజైన్ వస్తే ఇదే నా ఫేవరెట్ అన్నంతగా దాన్ని అక్కున చేర్చుకుంటారు. అందుకే న్యూయార్క్‌కి చెందిన డిజైనర్ సంస్థ రోజీ అసోలిన్ ఇవే ప్రత్యేకతలతో 'షీర్ రైట్ ప్లెయిడ్ స్కర్ట్'ను రూపొందించింది. ఎరుపు కలగలిసిన మట్టి రంగుల్లో ఉన్న దీనికి, కింది వైపు పల్చటి వస్త్రంతో కుచ్చులా కుట్టి విభిన్నమైన లుక్‌ని తీసుకువచ్చారు. rosieassoulin.com లో దొరికే దీని ధర రూ.1,35,500.